# సమర్థులనే ఎన్నుకోవాలి

- విద్యావంతులు ఐక్యం కావాలి
- గోల్‌మాల్ పార్టీలతో ఓటర్లు జాగ్రత్త
- లక్ష్యంతో పనిచేసే పార్టీ బీఆర్ఎస్
- వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి
- నిరంజన్‌రెడ్డికి ప్రజాదరణ : రావుల



మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు

వనపర్తి, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికల్లో సమర్థులనే ఎన్నుకోవాలని, అప్పుడే అభివృద్ధి జరుగుతుందని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లాలోని నందిమళ్ల గడ్డలో మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, ఎలక్ట్రిషన్ అసోసియేషన్ సభ్యులు, ఆర్యవైశ్య పట్టణ సభ్యులతో వేర్వురుగా సీనియర్ నేత రావుల చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి నిరంజన్‌రెడ్డి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో మంచి పనులు చేసే అభ్యర్థులు, పార్టీల చరిత్రను తెలుసుకోని ఓటేయాలని సూచించారు. ఉన్నత విద్యావంతులు కీలకంగా వ్యవహరించాలని, ప్రస్తుత ఎన్నికల్లోనూ వారంతా ఐకమత్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. వనపర్తి నియోజకవర్గాన్ని గతంలోనూ ఉన్నత విద్యావంతులే అధికంగా పరిపాలించారని మంత్రి చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధనతోపాటు తొమ్మిదిన్నరేండులగా అభివృద్ధి.. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అన్నారు. దివ్యాంగులకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ గౌరవంగా అందరితో సమానం జీవించేందుకు తోడ్పాటు నందించినట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే మన రాష్ట్రం నెంబర్‌వన్ స్థానంలో నిలిచిందన్నారు. ఛత్తీస్‌గఢ్, కర్ణాటకలో రూ.200, మధ్యప్రదేశ్, గుజరాత్‌తో రూ.600 మాత్రమే దివ్యాంగులకు అందిస్తున్నారని, కేవలం మన రాష్ట్రంలోనే సీఎం కేసీఆర్ రూ.4,016 అందిస్తున్నట్లు తెలిపారు. శారీరకంగా దివ్యాంగులుగా ఉన్నప్పటికీ ఏ రంగంలోనూ ఇతరులకు తీసిపోని విధంగా ఎన్నో సందర్భాలోల నిరూపించారని గుర్తు చేశారు. ఇంకా ఏమైనా సమస్యలుంటే ఒక్క ఫోన్ మెసేజ్ రూపంలో తెలియజేయాలని, వెంటనే స్పందిస్తామని వారికి భరోసానిచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో మనకున్న వనరులను ఉపయోగించుకుని కరోనా కష్టకాలం నుంచి గట్టెక్కి తెలంగాణ వ్యవసాయం, ఆర్థిక పురోగతి, మిషన్ భగీరథ, ఐటీ



దివ్యాంగుడిని ఆత్మీయంగా పలుకరిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

రంగాల్లో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని గర్వంగా చెప్పారు. ఏ చెరువు, కుంట చూసినా సాగు నీరు పుష్కలంగా కనిపిస్తుందని వివరించారు. తెలంగాణలో ఎక్కడ చూసినా పచ్చని పంటలు కళకళలాడుతున్నాయని చెప్పారు. తెలంగాణ భవిష్యత్ ప్రణాళికతో అధినేత కేసీఆర్ ముందడుగు వేశారని, ఇదే బాటలో తొమ్మిదిన్నరేండ్లలో అభివృద్ధి, సంక్షేమ మార్గాలను విజయవంతంగా అమలు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. ఇంకా భవిష్యత్‌లో రాబోయే తరాలకు అవసరమైన వాటిపై బీఆర్ఎస్ ఓ విజన్‌తో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీకి ప్రజలు బాసటగా నిలబడాలని సూచించారు. పార్టీలన్నీ గోల్‌మాల్ గోవిందంలా ఉన్నాయని, ఆయా పార్టీ నాయకుల తీరే ఇందుకు నిదర్శనమన్నారు. వీరికి ఓ విజన్ అంటూ ఏదీ లేదని, ప్రజా సంక్షేమంపై ద్యాసే లేదని, ఎప్పుడూ అధికారం కోసమే వారి తపన అని విమర్శించారు.

### నిరంజన్‌రెడ్డికి ప్రజాదరణ : రావుల

నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సంక్షేమం కోసం పరితపిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డికి ప్రజల ఆదరణ ఉన్నదని మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. దివ్యాంగులు నియోజకవర్గంలో 6 వేల మంది ఉన్నారని, పింఛన్ తీసుకునే స్థాయి నుంచి పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని రావుల ఆకాంక్షించారు. 5 రోజులు మంత్రి సింగిరెడ్డికి సమయం కేటాయిస్తే.. ఆయన ఐదేండ్లు వనపర్తి ప్రజల కోసం పనిచేస్తాడన్నారు. కరోనాతో దేశంలోని అన్ని రంగాలు కుంటుబడినా.. ఒక్క తెలంగాణలోనే వ్యవసాయం ఆగకుండా పండుగలా సాగిందన్నారు. ఇందుకు సీఎం కేసీఆర్, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి కారణమన్నారు. సమావేశాల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, డాక్టర్ ప్రత్యూష, శ్రీనివాస్‌గౌడ్, నందిమళ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి సమక్షంలో వలసలు

వనపర్తిలోని మంత్రి నివాస గృహంలో 19వ వార్డుకు చెందిన మురళీసాగర్ ఆధ్వర్యంలో రవికుమార్ నాయుడుతోపాటు 30 మంది బీజేపీ అనుబంధ సంఘాల నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి సాధారంగా మంత్రి ఆహ్వానించారు. అదేవిధంగా శ్రీరంగాపురం మండలానికి చెందిన బీఎస్పీ జిల్లా కార్యదర్శి రమేశ్, బీజేపీ నాయకులు నరసింహా నాయుడు, నరేష్‌తోపాటు కాంగ్రెస్, బీజేపీ నాయకులు మంత్రి సమక్షంలో గులాబీ గూటికి చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, దివ్యాంగుల సంఘం రాష్ట్ర నాయకులు యాదగిరి, రాజేందర్, మల్లికార్జున్, గంధం లక్ష్మయ్య, కృష్ణయ్య, మహిళా నాయకురాలు కృష్ణవేణి, ట్రెస్మా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య నాయకులు శ్రీనివాస్‌గౌడ్, ప్రకాశ్, రాఘవేందర్, డాక్టర్ వీరయ్య, డాక్టర్ ప్రత్యూష, రాఘవేంద్ర, వెంకటేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



తిప్డంపల్లిలో ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

## టెన్షన్ వద్దు.. కారుకు ఓటెయ్..

- బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం
- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

ఆత్మకూరు, నవంబర్ 26: ఇన్నాళ్లు కండ్లబడని వారందరూ ఊర్లల్లకి వచ్చి ఓట్లు అడుగుతుంటె టెన్షన్ పడకండి, కారు గుర్తుకు ఓటేసి మా వెనకాల కేసీఆర్ సారు ఉన్నాడని చెప్పాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలో ఆదివారం రెండోవిడుత ప్రచారం నిర్వహించారు. మండలంలోని జూరాల, గుంటిపల్లి, మోట్లంపల్లి, మేడెపల్లి, దేవరపల్లి, తిప్డంపల్లి, రేచింతల, వీరరాఘవపూర్, తూంపల్లి, కత్తెపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో భూములు బీడుపడి ఉండేవని, రైతులు కూలీలు వలసలు పోవడంతో ఇండ్లకు తాళాలు కనిపించేవి, పదేండ్ల కేసీఆర్ పాలనలో జరిగిన మార్పును ప్రజలు గుర్తించాలన్నారు. ఓట్లప్పుడు వచ్చి ఇష్టమొచ్చిన హామీలు గుప్పించే గ్యారెంటీలేని పార్టీల మాటలు నమ్మితే మొదటికే మోసం వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అమలుకాని స్కీములు, స్కాములని అన్నారు. కేసీఆర్ అంటే తెలంగాణ ప్రజల గుండెచప్పుడు, భరోసా అని అన్నారు. ఎన్నికలయ్యాక కండ్లకు కూడా కనిపించకుండా పారిపోయే పార్టీలకన్నా నిత్యం మీ మధ్యనే ఉంటూ మీ మంచిచెడులు చూస్తూ ఉండే బీఆర్ఎస్ పార్టీకే ఓటేసి గెలిపించాలన్నారు. కర్ణాటకలో ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని, నేడు రైతులకు రోజుకు 5 గంటల కరెంట్ కూడా ఇవ్వడంలేదని ఆరోపించారు. వచ్చే ఏడాది నుంచి రైతుబంధు రూ.16వేలకు పెరుగుతుందని, పింఛన్లు కూడా దఫాల వారీగా రూ.5 వేలకు పెంచుతామన్నారు. కాంగ్రెస్ నాయకులు రైతులను మోసం చేసేందుకు ఎన్నో కుయుక్తులు పన్నుతున్నారన్నారు. వాళ్లు ఎన్ని కుట్రలు చేసినా ఎలక్షన్ కమిషన్ రైతుబంధు డబ్బుల విడుదలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందన్నారు. ధర్మం వైపే దేవుడు నిలబడ్డాడన్నారు. రైతులను అవమానపరిచేలా మాట్లాడిన రేవంత్‌రెడ్డిని కారు గుర్తుకు ఓటేసి తరిమికొట్టాలన్నారు. ఎన్నికలైన నెల రోజుల్లోనే ఆత్మకూ రును రెవెన్యూ డివిజన్ చేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారన్నారు. కారు గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ఆత్మకూరు ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేరుస్తానని హామీనిచ్చారు. కార్యక్రమాల్లో ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, జెడ్పీటీసీ శివరంజని, పీఏసీఎస్ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి పట్టం కట్టండి

- కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



వీపనగండ్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

వీపనగండ్ల, నవంబర్ 26 : కారు గుర్తుకు ఓటు వేసి.. అభివృద్ధికి పట్టం కట్టాలని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి కోరారు. మండలకేంద్రంతో పాటు మండలంలోని తూంకుంట, సంగినేనిపల్లి గ్రామాల్లో ఆదివారం ఎమ్మెల్యే బీరం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాపై నమ్మకముంచి గెలిపించినందుకుగానూ ప్రతి గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానన్నారు. అదేవిధంగా మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో ఆశీర్వదించాలని ఆయన కోరారు. తూంకుంట నుంచి వీపనగండ్ల మీదుగా గోవర్ధనగిరి గ్రామం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టామని గుర్తుచేశారు. తూంకుంట నుంచి సంగినేనిపల్లి, కల్వరాల, పుల్గర్‌చర్ల మీదుగా డబుల్ రోడ్డు నిర్మాణం చేపటినట్లు తెలిపారు. తూంకుంటలో ఎస్‌బీఐ బ్యాంకు ఏర్పాటుకు ముంబాయికి వెళ్లి ఎస్‌బీఐ శాఖ ప్రధాన కార్యాలయంలో సంబంధిత అధికా రులతో మాట్లాడడం జరిగిందన్నారు. తూంకుంట నుంచి సంగినేనిపల్లి మీదుగా లక్ష్మినరసింహా స్వామి ఆలయం వరకు బీటీ రోడ్డు మంజూరు చేశానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, ఎంపీపీ కమలేశ్వర్‌రావు, జెడ్పీటీసీ సురగౌని మాధురి, రైతు బంధు సమితి మండ లాధ్యక్షుడు ముంత మల్లయ్య, సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, ఎంపీటీసీలు భాస్కర్‌రెడ్డి, రాముడు బీఆర్ఎస్ మండల కోఆప్షన్ సభ్యురాలు, మౌలానాబీ మాజీ సర్పంచ్ మంజుల, మాజీ ఎంపీటీసీ మహేశ్వరి నాయకులు విజయ్ కుమార్, కరుణాకర్ రెడ్డి, బాల్‌చందర్, జయంతి, సాయిబాబా, నారాయణ, శ్రీను, కిరణ్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే తెలంగాణ ప్రగతి

- మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి
- రంగాపురంలో ఎన్నికల ప్రచారం

పెబ్బేరు, నవంబర్ 26: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని..ఇప్పటి వరకు జరిగిన ప్రగతి ఆగిపోకూడదంటే మళ్లీ ఆ పార్టీకే మద్దతివ్వాలని మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పెబ్బేరు మండలం రంగాపురంలో బీఆర్ఎస్ కార్యకర్తల ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. తెలంగాణను అభివృద్ధి చేయాలన్నా, రక్షణ కవచంలా పనిచేయాలన్నా బీఆర్ఎస్‌కే సాధ్యమని చెప్పారు. కాంగ్రెస్‌కు అధికారం అప్పగిస్తే రాష్ట్రం ఆధోగతి పాలవుతుందన్నారు. యాభై ఏండ్లు పాలించిన కాంగ్రెస్ రాష్ట్రంలో ఏమి సాధించలేదన్నారు. ప్రజల జీవనప్రమాణాలు మెరుగు పర్చి, అభివృద్ధిలో దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టిన ఘనత బీఆర్ఎస్‌దే అన్నారు. అందుకే మూడోసారి కేసీఆర్ సీఎం అయ్యేందుకు అందరూ మద్దతివ్వాలని కోరారు. మంత్రి నిరంజన్‌రెడ్డిని రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించేందుకు కారు గుర్తుకు ఓటేయాలని రావుల విజ్ఞప్తి చేశారు.



రంగాపురం ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న రావుల చంద్రశేఖర్‌రెడ్డి

కార్యక్రమంలో జెడ్పీటీసీ పెద్దింటి పద్మ, నాయకులు రాజశేఖర్, కృష్ణారెడ్డి, వెంకటేష్, ఆంజనేయులు సాగర్, వాసురెడ్డి, కొండారెడ్డి, మురళిరెడ్డి పాల్గొన్నారు.